సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 27 జనవరి 2024 : పేజీలు 16

## సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో

# 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జెండాను ఆవిష్కరించారు ముందుగా 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 1950, జనవరి 26వ రోజున మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.మన స్వాతంత్ర్య సమరయోధులు తీసుకువచ్చిన రాజ్యాంగం ద్వారానే మనం ఇప్పుడు ఒక ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు.

మిగతా 2లో

## 900 అడుగుల

# భారత్ త్రివర్ణ పతాకం ఊరేగింపు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; భారత్ మాతా కీ జై, ఈస్ట్ అర్ వెస్ట్ ఇండి యా ఈజ్ బెస్ట్, జై శ్రీ రామ్..... అనే నినాదాలతో, దేశ భక్తి గీతాలతో లష్కర్ వుర వీధులు మారు మ్రోగాయి. సికింద్రాబాద్ కొత్త ఎల్లయ్య హై స్కూల్, మక్తల ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం 900 అడుగుల భారీ మువ్వన్నెల పతాకాన్ని ర్యాలీగా ఊరేగి ంచారు. మాజీమంత్రి, సనత్ నగర్ శాసన సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ జెండా ఊపి తిరంగా ర్యాలీని ప్రారంభి ంచారు. వివిధ వేశధారణల్లో ఉన్న చిన్నారు లను ఆప్యాయంగా పలక ˘రించి, గణత ంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2లో

## క్రీడలతో

# ఆరోగ్యం, దృఢత్వం

### ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని...తద్వారా ఎంతో ఆరోగ్యంగా, దృఢంగా ఉంటారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం అమీర్ పేటలోని డికె రోడ్‌లో గల మున్సిపల్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే తలసాని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన క్రికెట్ ఆడి పోటీలకు హాజరైన క్రీడాకారులను ఉత్సాహపర్చారు. ఇలాంటి పోటీలను వేదికగా చేసుకొని తమ ప్రతిభను చాటాలని, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించాలని పిలువునిచ్చారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలలో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 40 టీమ్‌లు పాల్గొంటున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నిర్వహకులు కార్తీక్, కుమార్, చింటు, బిఆర్ఎస్ పార్టీ అమీర్ పేట డివిజన్ జనరల్ సెక్రెటరీ సంతోష్, నాయకులు కూతురు నర్సింహ, బలరాం, గులాబ్ సింగ్, ఉత్తమ్ సింగ్, సుమిత్ సింగ్, బాసా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాట్య గురు అనితకు నాట్య విభూషణ్



-ముషీరాబాద్ మేజర్ న్యూస్శ్రీ కళానికేతన్ కళాక్షేత్రం నాట్య గురు దుంపేటి అనిత కు త్యాగరాయ గానసభ శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఘన సత్కారం చేసి ంది. కళా విభూషణ్ అవార్డ్ మెమెంటో సర్టిఫికేట్ తో డంపేటి అనితను ఘనంగా సత్క రి ంచారు .దైవ భక్తి - దేశ భక్తి

మిగతా 2లో

## గచ్చిబౌలి కార్పొరేటర్ వార్డు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి కార్పొరేటర్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గురువారం గచ్చిబలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, భారత మాత, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,ల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటిం చారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్పొరేటర్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛా, స్వతంత్రంతో పాటు అందరికీ న్యాయం అందాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున జరుపుకునే ఈ పండుగను ప్రజలందరూ సగర్వంగా జరుపుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను, దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన మహనీయులను గుర్తు చేసుకోవాలని అన్నారు. శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రచించబడిన రాజ్యాంగంతో సర్వ సత్తాక గణతంత్రం అవతరించిన మన దేశం గత ఏడు దశాబ్దాల కాలంలో అగ్రగామి ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి ఎన్నో సమస్యల వలయంలో ఉన్న మన దేశానికి డా. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక దిక్సూచిలా నిలిచి దిశానిర్దేశం చేసిందన్నారు. మన ప్రభుత్వాలు శరీరాలైతే దాని ఆత్మ రాజ్యాంగమని పేర్కొన్నారు. అటువంటి రాజ్యాంగం అమలులోనికి వచ్చిన నాటినే నేడు మనం గణతంత్ర దినోత్సవంగా నిర్వహించుకొంటున్నామని వివరించారు. కులమతాలకు అతీతంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలందరూ కలిసి జరుపుకునే పండుగ గణతంత్ర దినోత్సవం. భారతదేశ ప్రయాణానికి దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి నాయకత్వంలోని కమిటీ 2 సంవత్సరాల 11 నెలల 8 రోజులు శ్రమించి రూపొందించింద రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవం అన్ని అన్నారు. భిన్న సంస్కృతులు, విభిన్న సంప్రదాయాలు, విలక్షణమైన సామాజిక భిన్నత్వంతో కూడిన ఏకత్వాన్ని ప్రదర్శించడమే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్ గొప్పతనమని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం. భారత పౌరుల విశ్వమానవ తత్వానికి, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ప్రాపంచిక దృక్పథానికి ప్రతీక అని వెల్లడించారు. పలు రకాల వేష భాషలు, ప్రాంతాలు, నైసర్గిక స్వరూపాలతో కూడిన భారతదేశం రాష్ట్రాల సమాఖ్యగా ఏకత్వాన్ని ధృఢంగా కొనసాగించడం గర్వకారణమన్నారు. ఇది దేశ ప్రజల రాజనీతి దార్శనికతకు నిదర్శనంగా నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ,కాలనీ వాసులకు, స్థానిక నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో

# 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**మొదటి పేజి తరువాయి :** దేశం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు.రాజ్యాంగం ద్వారానే మనమంతా ఒక్కటిగా ఒకే దేశంలో ఉంటున్నామన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి కొన్ని చట్టాలు ఉంటాయి, ఆ చట్టల ద్వారానే ప్రజలందరూ ఒక క్రమమైన పద్ధతి ప్రకారం జీవిన విధానం కొనసాగిస్తున్నామన్నారు. పోలీసులు ప్రజల ధనమాన, ప్రాణాలకు రక్షణగా ఉంటారన్నారు. రాజ్యాంగ ప్రకారం ప్రతీ ఒక్క పౌరుడు చట్టాలను అనుసరించి ఆత్మగౌరవంతో జీవిస్తారన్నారు. పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటామని కంకణ బద్ధులవ్వాలన్నారు.ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ సేవలు కనబర్చిన 18 మంది పోలీస్ సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పతకాలను సీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ ట్రాఫిక్ సీపీ నారాయణ్ నాయక్, సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ జి. వినీత్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఐపీఎస్., మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ఐపీఎస్., ట్రాఫిక్ డిసిపి డివి శ్రీనివాసరావు, ఐపీఎస్., డీసీపీ సైబర్ క్రైమ్స్ కె. శిల్పవల్లి, విమన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, డీసీపీ అశోక్, రాజేంద్రనగర్ ఏడీసీపీ శ్రీమతి రష్మి పెరుమాళ్, ఐపీఎస్., మాదాపూర్ ఏడీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ఏడీసీపీ ట్రాఫిక్ వేణుగోపాల్ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీస్డబ్ల్యు ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది,మరియు మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నాట్య గురు అనితకు నాట్య విభూషణ్

**మొదటి పేజి తరువాయి :** శీర్షికన జరిగిన నాట్యో త్సవంలో నాట్య గురు అనిత శిష్యులు పాల్గొని మనోహరంగా నాట్యం చేసారు.ఇందులేఖ నంది అవార్డ్ విజేతగా నిల్చింది.గోపాలవురం బీమవరం హనుమకొండ బ్రాంచేస్ లో అనిత నాట్య గురు బాలలకు శిక్షణ ఇస్తున్నారు. టీ.గౌరీ శంకర్ లంకా లక్ష్మీ నారాయణ దైవజ్ఞ శర్మ సతీమణి చండు ఆంజనేయులు వీర భోగ వసంత రాయలు మాగంటి ప్రసాద్ బాబు అతిథులుగా హాజరయ్యారు.అనితను అభినందించారు-ముషీరాబాద్ మేజర్ న్యూస్

### సెట్విన్ ప్రధాన కార్యాలయంలో

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



చార్మినార్, మేజర్ న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయంలో పతాకావిష్కరణ శుక్ర వారం ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే. వేణు గోపాల్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రావు మాట్లా డుతూ ఉద్యోగులందరూ సంస్థ వురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, మేనేజర్ ఎం ఎ.మొయిజ్, సూపరింటెండెంట్ ప్రసాద్ రావు, రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### 900 అడుగుల

## భారత్ త్రివర్ణ పతాకం ఊరేగింపు



**మొదటి పేజి తరువాయి :** మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణశ్రీనివాస్ గౌడ్, అత్తెల్లి మల్లిఖార్జున గౌడ్, మక్తల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా గాంధీజీ, నెహ్రూ, భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీ బాయి, శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతాదేవి, హనుమంతుడు, కొమరం భీమ్ తదితర వేషాలతో చిన్నారులు జాతీయ సమైక్యత, సమగ్రత, ఆధ్యాత్మిక చింతనలను ప్రతిభింబించారు. సోమసుందరం వీధిలోని కొత్త ఎల్లయ్య హై స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మంజు టాకీస్, పార్క్ లెన్, మహాత్మా గాంధీ విగ్రహం, మహంకాళి పోలీసు స్టేషన్, సుభాష్ రోడ్, బాటా, దర్గా, ప్యాట్నీ సెంటర్ ల మీదుగా స్కూల్ చేరుకుంది. కాగా అతి పెద్ద జాతీయ పతాకాన్ని, వేష ధారణులను దారి పొడవునా ప్రజలు తమ సెల్ ఫోన్ లలో చిత్రీకరించుకున్నారు.

### వినియోగదారులకు నాణ్యమైన

## గృహోపకరణాలు అందిస్తాం

### ఏషియన్ పెయింట్స్ ఎండి అమిత్



కాప్రా, మేజర్న్యూస్ : వినియోగదారులకు నాణ్యమైన గృహోపకరణాలను అందించేందుకు ఏషియన్ పెయింట్స్ నూతనంగా బ్యూటిఫుల్ హోమ్స్ స్టోర్స్ను ప్రారంభించామని ఏషియన్ పెయింట్స్ ఎండి, సిఈఒ అమిత్ సింఘల్ అన్నారు. ఏఎస్ రావునగర్ డివిజన్ బృందవన్ కాలనీలో నూతనంగా విశ్వకర్మ ఎలాక్ట్రికల్స్ వారితో కలసి ఏర్పాటు చేసిన ఏషియన్ పెయింట్స్ బ్యూటివుల్ హోమ్స్ స్టోర్ను ఆయన ముఖ్య అతిదిగా హజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మహేష్ సంస్థ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్న్యూస్ : కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కుషాయిగూడ బస్టాప్ కూరగాయల మార్కెట్ వద్ద అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షనే ధ్యేయంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పండాల శివకుమార్ గౌడ్, పనగట్ల చక్రపాణి, చిత్తుల కిషోర్, పంజాల బాబు, వాసుదేవ ముదిరాజ్, బ్రహ్మ చారి, జి. కృష్ణ కుమార్, యాదయ్య, చల్లా వెంకటేష్, దినేష్, గణేష్, రాజు, నందు, చల్లా వెంకటరమణ, బన్నాపురం నాగరాజు, లడ్డు, భాస్కర్, జెనార్దన్, బుడంపల్లి వెంకటేష్, సారా శ్రీధర్, దూసరి శ్రీకాంత్, క్రాంతి, శ్రీనివాస్ రెడ్డి, ఉల్లిగడ్డ వెంకటేష్, బాబు, బ్యాంక్ రాజు,మణి కిరణ్, సాయి కిరణ్, సుధాకర్,చల్లా శ్రీనివాస్, వినోద్ చారి, సాకేత్, సత్యనారాయణ, రూపే ష్, మహేష్, శ్రీ రాములు, డి. శ్రీనివాస్,స్వామి,నవీన్, జగదీష్, కృష్ణ, నాని, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి : శేరి సతీష్ రెడ్డి





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు కృూఎషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేరి సతీష్ రెడ్డి అన్నారు. భారత 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ 1లో మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను షేరీ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులైన గాలి బాలాజీ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, యస్ సి సెల్ ఫని, రాజేష్ గౌడ్ లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం షేరీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం జనవరి 26 1950 లో అమలులోకి వచ్చిందని, దేశానికి స్వాతంత్రం వచ్చిననాటికి స్వంత రాజ్యాంగం లేదని డా బీఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి ఒక్కరు కృూఎషి చేయాలని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి ప్రజలకు మేలు జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. భారత రాజ్యాంగా పరంగా కూకట్ పల్లి ప్రజలకు వారి హక్కులు నెరవేరే విధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, టిల్లు, ఉపేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు చేసిన నిస్వార్ధ త్యాగాల ఫలితమే గణతంత్ర దినోత్సవం - శాఖరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గొప్ప సాంస్కృూఎతిక, సాంప్రదాయ విలువలతో కూడిన స్వతంత్ర భారతదేశంలో భాగమైనందుకు దేశ ప్రజలుగా గర్విస్తున్నాం అని డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శాకారి అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రేయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ ఘనంగా నిర్వహించారు. గేటెడ్ కమ్యూనిటీలు చిన్నసైజు బారతదేశం లాగా 29 రాష్ట్రాల ప్రజలు అన్ని మతాల వారు కలిసి పెద్ద కుటుంబంలా కలగలసి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ డి ఆర్ డి ఓ, యస్ శాంఖరి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. గొప్ప సాంస్కృూఎతిక విలువలు, సాంప్రదాయాలతో కూడిన ఈ వైవిధ్యమైన స్వతంత్ర భారతదేశంలో భాగమైనందుకు దేశ ప్రజలుగా గర్విస్తున్నామని అన్నారు. అధ్యక్షుడు బండి.మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామ్, స్నాపర్ సూర్య, ఆర్ వి ఆర్ ప్రసాద్, నీరజా, ప్రమోద్ రెడ్డి, యామిని, దీప్తి, సతీష్, మిథిల్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# శరీర దృఢత్వానికి వ్యాయామం దోహదపడుతుంది

## నేషనల్ బాడీ బిల్డింగ్ జడ్జి దేవేందర్







కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శరీర దృూఎడత్వానికి వ్యాయామం ఎంతో అవసరమని నేషనల్ బాడీ బిల్డింగ్ జడ్జి దేవేందర్ అన్నారు. శుక్రవారం కర్మన్ ఘాట్ చౌరస్తా లోని కేవిఆర్ ఫిట్నెస్ జోన్ జిమ్ 5వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన 5కే రన్ లో వందలాది మంది యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిదంగా ప్రాణిహిత ఆర్థోపెడిక్, కామినేని ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవేందర్ మాట్లాడుతూ యువసేన వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొప్పుల వెంకట్ రమణ, కె.వి.ఆర్ జిమ్ నిర్వాహకులు నీరుడి అనూష లు సేవా దృూ ఎక్పథంతో ముందుకు వచ్చి ఎంతో మందికి ఉచిత సేవ కార్యక్రమాలు చేస్తుండటం అభినందనీయం అన్నారు. అనంతరం మొదటి విజేతకు సంవత్సరం, రెండవ విజేతకు ఆరు నెలలు, మూడవ విజేతకు మూడు నెలల పాటు ఉచిత జిమ్ సౌకర్యం అందజేస్తూ సర్టిఫికెట్ లను అందించారు. ఈ సందర్భంగా నిర్వాహుకులు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం శిక్షణ పొందుతున్న వారికి మా జిమ్ లో ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. స్త్రీలకు ఫీజులో రాయితీ ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్సమ్ శ్రీనాథ్, ప్రవీణ్, శివశంకర్, నరేందర్ రెడ్డి, అక్షయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి చేనేత కార్మిక సంఘం భగత్ సింగ్ నగర్ సరూర్నగర్ డివిజన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. సంఘ అధ్యక్షుడు కుంట్ల ఆంజనేయులునేత ,వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగాచారిలుజెండావిష్కరణ చేశారు. ఈ జెండావిష్కరణలో గోశిక నరసింహ, జక్క నాగయ్య,శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోడేకిఖబర్ 2బిహెచ్‌కె ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేసిన లక్ష్మినారాయణ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంగళ్హాట్ గోడేకిఖబర్లోని డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో జై భీమ్ నవ యువక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అడ్డాకుల లక్ష్మినారాయణ మాదిగ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సి. దాస్ మాదిగ,కె. మల్లేష్ మాదిగ,వి. బాబూరావు మాదిగ, ఎస్. పరమేష్,ఎస్. దేవకర్ణ,ఏ.బాలయ్య,గంగారామ్,వెంకటేష్, బంటి,ఆర్.నర్సింగ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నల్లకుంట, మేజర్ న్యూస్: అంబరపేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ లోని నర్సింహ బస్తీలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.త్రివర్ణ పతాకం ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నర్సింహ బస్తీ అధ్యక్షుడు బి ఆర్ స్ నాయకుడు భూపతినాథ్, బస్తీ కార్యదర్శి భాజపా నాయకుడు శ్రీనివాస్, సత్యనారాయణ , ప్రకాష్ ,సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు,భాజపా నాయకులు మహేందర్,ప్రెమ్ ,కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్,, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పలువురు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ పి విజయ రెడ్డి, కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జుబ్లిహిల్స్.



75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసినగర్, బిఎన్ రెడ్డి నగర్,వెంకట్ రెడ్డి నగర్,మధుసూధన్ రెడ్డి నగర్,గాంధీ నగర్, భరత్ నగర్ వివిధ కాలనీ లో కార్పొరేటర్ బోంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. కాప్రా,మేజర్ న్యూస్:



చక్రిపురం కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి .కొండారెడ్డి.అశోక్ అర్జున్ వరాల.సంతోష్ గుప్తా.జగన్మోహన రెడ్డి.మురళి. ఆంజ నేయులు. తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్:



# కామ్రేడ్ల జిల్లా కార్యాలయంలో ఎగిరిన మువ్వన్నెల జెండా

## పతాక ఆవిష్కరణ చేసిన ఎస్. ఛాయాదేవి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రధాని మోడీ నియంతృాఎత్వ పాలనతో భారత ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడిందని, ప్రజాసామ్యవాదులాఅందరు ఏకమై తీవ్రంగా ప్రతిఘటించవలసిన అవసరం ఉందని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి తెలిపారు. 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యాలయం వద్ద శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎస్. ఛాయాదేవి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ పౌరులను 'మనం' మరియు 'వారు'గా హిందువులు మరియు ముస్లింల మధ్య మతపరమైన విభజనలు సృాఎష్టిస్తూ, మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ హింసాత్మక ఎజెండాను అమలు చేస్తూ శాంతియుత భారత దేశంలో యాధృాఎచ్ఛిక హింసను నిశ్శబ్దంగా ప్రోత్సహిస్తుందని, ఇది దేశ ప్రజాస్వామ్యానికి, లౌకికవాదానికి, సమైక్యవాదానికి పెను ప్రమాదం అని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో ప్రధాని మోడీ ప్రభుత్వం అన్నిరంగాల్లో ఘోరంగా విఫలమైందని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, మానవ హక్కులు క్రమపద్ధతిలో కూల్చివేయబడుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, రైతు, కార్మిక, ప్రజా వ్యతరేక విధానాలను దేశ ప్రజలు గ్రహించి, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఓడించి తరిమికొట్టాలని ఎస్. ఛాయాదేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, షంషద్దీన్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ విమెన్ ఫోరమ్ కన్వీనర్ పి. ప్రేమ్ పావని, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, పల్లె నరసింహ, నేతలు లక్ష్మి నారాయణ , ఉప్పలయ్య, సిపిఐ నేతలు వెంకటయ్య, ఆర్. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మారావు క్యాంపు కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగినప్పుడే దేశానికి స్వాతంత్ర్యం లభించిన నిజమైన సార్ధకత లభిస్తుందని సికింద్రాబాద్ ఎంఎల్ఏ, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ లో 75వ గణతంత్ర దిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ సామల హేమ, యువ నేత రామేశ్వర్ గౌడ్ తో పాటు సీతాఫలమండి ఆసుపత్రి వైద్యాధికారులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ పలు డివిజన్‌లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈరోజు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై దాడిగా సందీప్ రాజ్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో మాజీ డివిజన్ అధ్యక్షులు గంట రాజు సాగర్, అమర్నాథ్ గౌడ్, శిల్పాచారి, అనిల్, బ్రహ్మాజీ, సీనియర్ నాయకులు ఎండి జాపర్, కొమురమ్మ, భూషణం, సుదర్శన్, కృష్ణ, యూసుఫ్, గాడి కాని సంతోష్, భూపతి హరి అనంత కృష్ణారావు లీగల్ నవీన్, మంద ప్రభాకర్, గోక రాములు, రమేష్, నరసమ్మ, లక్ష్మి యాదవ్, చంద్రకళ సులోచన, రవి శంకర్, సాయి, మరి కొంతమంది నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వల్లాల గ్రౌండ్స్‌లో 75వ గణతంత్ర వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసఫ్ గూడ చెక్ పోస్ట్ వల్లాల గ్రౌండ్స్ లో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.నవీన్ యాదవ్, బీసీ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ పాల్గొని పతకావిష్కరణ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురికి సహాయ సహకారాలు అందించారు. ఈ సదర్భంగా గణతంత్ర దినోత్సవ సందేశం అందజేశారు. కార్యక్రమం లో రమేష్ యాదవ్, వెంకట్ యాదవ్, రెడ్ క్రాస్ చైర్మన్ భీమ్ రెడ్డి, రెడ్ ఫ్రాస్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నవనిర్మాణ సేన ప్రతినిధులు, నవరన్ యాదవ్ అభిమానులు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాణి పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలోపాల్గొన్న ఎర్రగుంట్ల లక్ష్మణ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని రాణి పార్కు వాకర్స్ అసోసియేషన్ తరపున ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బి.జె.పి. సీనియర్ నేత ఏర్రగుంట్ల లక్ష్మణ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా తెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఏర్ర శ్రీనివాస్‌రావు,కరణ్ వోరా,ప్రసాద్,నరేష్, భాస్కర్,వసంత్, మంగళ్‌దీప్,బిక్షపతి, శివాజీ,ఓం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్‌లోని ఎల్. నారాయణ నగర్, న్యూ అశోక్ నగర్, సంజీవపురం, పార్సిగుట్ట, వారాసిగూడా, బౌద్ధనగర్, ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించిన బీజేపీ నాయకులు. ఈ కార్యక్రమంలో వెంకటరమణి, పి. రవి ప్రసాద్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. స్వరూప గౌడ్, మాజీ కార్పొరేటర్ హన్మంతు, దత్తు, లడ్డు, కుమార్, ఉపేందర్, ఓములు, శ్యామ్, సత్యనారాయణ, వెంకటేష్, సుధాకర్, సుబ్బారావు, కొమరయ్య, బాలకృష్ణ గౌడ్, నవీన్, ఉమాపతి, బట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.నవీన్ యాదవ్ యూసఫ్ గూడ చెక్ పోస్ట్ వద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో పాల్గొని విద్యార్థులకి సందేశం ఇచ్చి మాఠాయిలు పంపిణీ చేశారు. **జూబ్లీహిల్స్ మేజర్ న్యూస్**




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ ఆశ్రమంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బాస్ అధ్యక్షులు కె. రాధాకృష్ణ జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్,రాకేష్, దేవర రాజేశ్వర్‌తోపాటు బాస్ సభ్యులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎండిఏ ప్రధాన కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఎగరవేసిన మెట్రోపాలిటన్ కమిషనర్ దాన కిషోర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హెచ్‌ఎండిఏ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ పీఎం దాన కిషోర్ జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండిఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీమతి అమరాపాల్ ఖాతా ఐఏఎస్ సెక్రటరీ చంద్రయ్య మరియు హెచ్‌ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్స్ విద్యాధర్, కే.శ్రీనివాస్ మరియు ఇంజనీరింగ్ ఇన్చార్జి చీఫ్ ఇంజనీర్ పరంజ్యోతి ఎస్సీ యూసుఫ్ హుస్సేన్ మరియు ఫైనాన్స్ విజయలక్ష్మి చీఫ్ అకౌంట్ ఆఫీసర్, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, హెచ్‌ఎండిఏ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# జలమండలిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎండి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):మన బాధ్యతల్ని మనం సక్రమంగా నిర్వర్తిస్తే.. దేశానికి సేవ చేసినట్టే అని ఎండీ సుదర్శన్ రెడ్డి అన్నారు. జలమండలిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీరు అనేది ప్రతి ఒక్కరికీ అవసరం అన్నారు. మన పని సక్రమంగా చేసినప్పుడే ప్రజలకు ఉత్తమ సేవలు అందించగలమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ.. వాటిని అధిగమించి ముందుకెళ్లాలన్నారు. గడచిన కాలంలో బోర్డుకు ఎన్నో అవార్డులు వచ్చాయని ఇందులో అధికారులు, ఇంజినీర్ల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. వారంతా ఉత్తమ ప్రదర్శన కనబర్చడంతోనే ఇది సాధ్యమైందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ ఏడాది మరింత ఉత్సాహంగా పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-1 అజ్మీరా కృష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్ - 2 స్వామి,



సీజీఎంలు, జీఎంలు, వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, యూనియన్ల ఇతర ప్రతినిధులు పాల్గొనారు.

# ఈఎస్‌సిఐలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేసిన డైరెక్టర్ జి రామేశ్వరరావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి : గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్ లక్ష్మీ కాంతారావు సభకు స్వాగతం పలికారు , అనంతరం ఈఎస్సిఐ డైరెక్టర్ జి రామేశ్వరరావు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు , అనంతరం జాతీయ జెండాను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామేశ్వరరావు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ ఆయన రాసిన రాజ్యాంగ ముసాయిదా రూపకల్పంలో ఆయన రాజ్యాంగ పరిషత్ చైర్మెన్గా కీలకపాత్ర పోషించారు. ప్రతి పౌరుడు దేశానికి ప్రాధాన్యత నివ్వడం హక్కుల పట్ల గ్రాఎహ కలిగి ఉండడం దేశ పురోగతికి ఎంతో ఉపయోగకరమన్నారు.అదేవిధంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లోఆధునిక సౌకర్యాలతో నూతనంగా రూపొందించిన కంప్యూటర్ ల్యాబ్ మరియు క్లాస్ రూమ్లను డైరెక్టర్ ప్రారంభించారు. అనంతరం పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ స్కూల్ ప్రిన్సిపల్ బి జగన్మోహన్ రెడ్డి వందన సమర్పణ చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిన్నారులకు చాక్లెట్లు పంచిపెట్టారు, కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరికీ ఫలహారాలు అందించారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.శుక్రవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ జోనల్ కమిషనర్ స్నేహ శబరీస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కారించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి శాఖల అధికారులు,బిజెపి రాష్ట్ర నాయకులు కసి రెడ్డి భాస్కర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి, డిఈలు, ఏఈలు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు కళాశాల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో ప్రత్యేకమైనదని, ఎన్నో కార్యక్రమాలకు సంస్కరణలకు పునాది అని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దృఎఢ నిశ్చయంతో , అంకితభావంతో భారతదేశ ప్రజలకు రాజ్యాంగాన్ని అందజేయడం జరిగిందన్నారు. దేశంలోని పేద ప్రజలకు అభివృఎద్ధి ఫలాలు అందే విధంగా, అమలుపరిచే విధంగా తయారుచేసి చరిత్ర పుటల్లో నిలిచిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృఎషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ ,అధ్యాపక బృఎందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేసిన ప్రిన్సిపాల్ ఎం. సైదులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బహదూర్‌పురా జూ పార్కులోని కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఎం. సైదులు జాతీయ జెండాను ఏగురవేసి,గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రత్యేకంగా డాన్స్‌చేసి,అందరిని ఆశ్చర్యంలో ముంచేత్తారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధి నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ తరపున అందజేసే ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా ప్రత్యేకంగా గోల్కొండ మండల డిప్యూటీ తహసిల్దార్ మహ్మద్ యూనస్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## మెహిదీపట్నం డివిజన్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన బిఆర్‌ఎస్ నేత మెట్టు నట్‌రాజ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెహిదీపట్నం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బి.ఆర్.ఎస్. మెహిదీపట్నం డివిజన్ అధ్యక్షులు మెట్టు నట్‌రాజ్‌కుమార్ పాల్గొని త్రివర్ణ పతకాన్ని ఏగురవేసి,అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు.

## పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ మహనీయుల చౌరస్తా లో ఏర్పాటు చేసిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సతీష్ కుమార్, అంజలి తదితరులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాటూరి రమేష్, ఆకులు రాజు, రామకృఎష్ణ, రవి నాయక్, బి. సాయిలు, బి. నాగార్జున ల్, పి. మల్లేష్, కే. బాలస్వామి, శ్రీనివాస్, కావలి కృఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల పతకాలు రెపరెపలాడాయి.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా ప్రతినిధులు, నాయకులు త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని సర్వసత్తాక సామ్యవాదలౌకిక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 74ఏళ్ళుపూర్తి చేసుకొని 75లోకి అడుగు పెడుతున్నామని అన్నారు.గురువారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, మియాపూర్ సీఐ ప్రేమ్ కుమార్ రావులతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి డివిజన్ లో ...** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గచ్చిబౌలిలో ...** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు,వార్డ్ మెంబర్లు,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హఫీజ్ పేట్ లో..** హఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ డివిజన్ లో ...** కొండాపూర్ డివిజన్ శ్రీరా నగర్ కాలనీలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాదాపూర్ డివిజన్..** మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో




బీఆర్ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హఫీజ్పేట్ డివిజన్ ..** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ , ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ,గంగారాం విలేజ్ ,సాయి నగర్ కాలనీల లో 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగికస్తుంది

## ఎమ్మెల్యే వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించి, జీవితాన్ని ధారపోశారని, అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బీరప్ప నగర్, ప్రసూన నగర్ సంక్షేమ సంఘాలు, శ్రీ సాయి లారీ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ రెండు వందల ఏండ్ల బ్రిటిష్ రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దుచేసి మన దేశ ప్రజల హక్కుల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా నిర్వహించు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల లింగం, నాగేష్, రాము, జనరల్ సెక్రెటరీ పెద్ది మల్లేష్, కోశాధికారి మురళి గౌడ్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ తిరుపతి, సభ్యులు కోటేశ్వరరావు వెంకట్ పద్మజా రెడ్డి, ప్రసూన నగర్ సంక్షేమ సంఘం చీఫ్ అడ్వైజర్ కే.నాగేంద్ర బాబు, అధ్యక్షులు ఆర్. సుబ్బారావు, సెక్రటరీ గోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రమేష్, కోదండరామ దేవాలయ అధ్యక్షుడు ఎం. రాంచందర్, ప్రధాన కార్యదర్శి రామబ్రహ్మం, సీనియర్ సిటిజన్స్ సంగం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, సెక్రటరీ ఎస్. నాగేశ్వరరావు, అధ్యక్షులు సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గన్ ఫౌండ్రీలో వాడవాడలా ఎగిన మువ్వన్నెల జెండా

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశంలోని అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించిందని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని , గన్ ఫౌండ్రీ డివిజన్లోని వాడవాడలా బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్వ ఓం ప్రకాష్ తో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. బస్తీలలోని పలు సంఘాలు, కమిటీలు కార్పొరేటర్ ను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ప్రతిబస్తీ భారత్ మాతాకీ జై... జై బోలో భారత్ మాతాకీ.. అనే నినాదాలతో మిన్నంటాయి. చిన్న, పెద్ద, ముసలి ,ముతక అనే తేడా లేకుండా జెండా ఎగిరే ప్రతి చోటా.. గుమికూడి గుండెల నిండా మువ్వన్నెల పథకాన్ని రెపరెపలాడించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దేశంలో భిన్న మతాలు ,భిన్న సంస్కృతులు ఉన్న, మనదంతా ఒకే జాతి, ఒకే మతం అని వెల్లడించారు. అది పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్, ప్రపంచ దేశాలకు దిక్సూచిలా మారిందని చెప్పారు. డివిజన్లో పార్టీలకు అతీతంగా ప్రజలు పోటీలు పడి జాతీయ జెండాను గౌరవించుకోవడం



మన దేశానికి ఉన్న గొప్పతనం అని వెలుగెత్తి చాటారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ కర్తలను స్మరించుకుందాం

## దేశ అభ్యున్నతికి కృషి చేద్దాం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అయిన భారత దేశ రాజ్యాంగ కర్తలను స్మరించుకోవడంతో పాటు దేశ అభ్యున్నతి కోసం యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజన్లతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని కాపాడాలని, రాజ్యాంగంలో ఉన్న నియమ నిబంధనలతో మన జీవితాన్ని కొనసాగంచాలని కోరారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మహనీయుడికి ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారని రాజ్యాంగాన్ని గౌరవించడంతో పాటు రాజ్యాంగానికి అనుగుణంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, బద్దుల వేణుయాదవ్, జయపాల్‌రెడ్డి పంజాల, పన్యాల జైపాల్‌రెడ్డి, సోలిపురం వెంకట్‌రాంరెడ్డి, అరుణ్, శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన త్యాగమూర్తులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం - నవీన్ యాదవ్



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. బానిస బతుకుల్లోంచి ప్రజలకు విముక్తి కల్పించాడిని తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భారత దేశానికి స్వాతంత్ర సాధించిన త్యాగమూర్తులను, పోరాట యోధులను స్మరించుకోవడం తమ కనీస కర్తవ్యం అని కాంగ్రెస్ నాయకులు, నవయువ నిర్మాణ్ వ్యవస్థాపక అధ్యక్ష్యులు వి.నవీన్ యాదవ్ ఉద్ఘాటించారు. 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని సుల్తాన్‌నగర్‌లో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవీన్ యాదవ్ ముఖ్యఅతిధిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో నేతలు జావిద్, ఇమ్రాన్, అహ్మద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని హెచ్‌ఎఫ్‌నగర్ ఫేజ్ –2 బస్తీ పార్టీ అధ్యక్ష్యులు షేక్ అబ్దుల్ ఘని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ముఖ్యఅతాధిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఘని గోపీనాథ్‌ను ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రహూఫ్, మోయిజ్, సికెందర్, సలీం, ఖరీం, మనావర్, అహ్మద్, ఆలం తదితరులు పాల్గొన్నారు.
ఫోటో 26 ఆర్ఎన్ 3 పేరుతో ఉంది .

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు














# డాక్టర్ అంబేద్కర్... జాతినిర్మాణ రూపశిల్పి

## కెపి విశాల్ గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : డాక్టర్ అంబేద్కర్... జాతినిర్మాణ రూపశిల్పి అని, స్వాతంత్ర్యోద్యమ కాలంలో సామాజిక, రాజకీయ హక్కుల కోసం అంబేద్కర్ నిరంతర పోరాటం చేయడమే కాకుండా పౌరుల స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం సమాంతర ఉద్యమాన్నే తీసుకొచ్చారని యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని, సూరారం, గిరి నగర్, జయరాం, నగర్, గార్డెన్ బస్తీ, కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ విజయ గణేష్ కూరగాయల మార్కెట్, కుదుబ్షాహీ మజీద్, రాజీవ్ యూత్ అసోసియేషన్, పలు కాలనీలలో, బస్తీలలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్క రించి, చిన్నారులకు మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం కుత్బుల్లాపూర్ గ్రామంలో గల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగాని ప్రవేశపెట్టిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పలు కాలనీ, బస్తీ సంక్షేమ సంఘం నాయ కులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాయ్ ఈ బైక్ షో రూంను ప్రారంభించిన కామారెడ్డి బిజెపి పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి




సికింద్రాబాద్ మేజర్ న్యూస్;సికింద్రాబాద్ లోని తాడ్ బాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జాయ్ ఈ బైక్ షో రూం ను కామారెడ్డి బిజెపి పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బైక్స్ మూలంగా కాలుష్యం నియంత్రణలో ఉండడంతో పాటు ఇంధనం అవుతుందని తెలిపారు.. ప్రతి ఒక్కరూ ఈ బైక్ లను వినియోగించాలని, మేకిన్ ఇండియాలో భాగంగా ప్రధానమంత్రి మోడీ అనేక రంగాలలో నూతన సంస్కరణలకు పెద్దపీట వేశారని ఆయన అన్నారు.

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.సైదాబాద్ ప్రధాన రహదారిపై వందలాది మంది స్వచ్ఛందంగా యువకులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.వెల కట్టలేని అమరవీరుల త్యాగాలను స్వరిస్తూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వాతంత్రం కోసం రక్తాన్ని చిందించిన స్వాతంత్ర సమరయోధులు, సైనికులు, త్యాగాలను గుర్తు చేసుకుంటూ యువత మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాఖుత్ పుర నియోజకవర్గ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే వీరేందర్ బాబు యాదవ్, యాఖుత్ పుర నియోజకవర్గ బిఆర్ఎస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ సుందర్ రెడ్డి, సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి, మన్నే రంగ, స్వాభిమాన్ పరిషత్ సభ్యులు ప్రభాకర్, వెంక టేష్,వినోద్,బల్ రాజ్,భాషిర్, మహిపాల్, శైలేందర్, రాజు, జాకీ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ద్వారానే భారతదేశానికి గొప్ప ప్రజాస్వామ్యం అందింది

## సీనియర్ పాత్రికేయులు ప్రసాద్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారతదేశానికి లభించిన గొప్ప ఆస్తి అని, ఆయన ద్వారానే భారతదేశానికి గొప్ప ప్రజాస్వామ్యం అందిందని, భారత రాజ్యాంగం ప్రధాన రూపశిల్పి డా బి ఆర్ అంబేద్కర్ అని సీనియర్ పాత్రికేయులు ఏంఇవి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భౌరంపేటలోని శిఖర స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పాత్రికేయులు, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత ఏంఇవి ప్రసాద్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ హేమలత ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధులు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మట్లాడుతూ 74 ఏళ్లలో రాజ్యాంగ ప్రసాదించిన హక్కులను వినియోగించుకోవాలని అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం లాంటి సూత్రాలను చెప్పారన్నారు. అనంతరం ప్రిన్సిపల్ హేమలత మట్లాడుతూ భారతదేశానికి 1947లో బ్రిటిష్వారి నుండి స్వాతంత్ర్యం లభించిందని 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. దీంతో భారత్ ఒక సార్వ భౌమ అధికారం కలిగిన గణతంత్ర దేశంగా గుర్తింపు పొందిందని చెప్పారు.

# వివిఆర్ విజెఐఈటిలో ఘనంగా సెల్యూట్ పరేడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివిఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెల్యూట్ పేరిట విద్యార్థుల పెరేడ్ నిర్వహించారు. కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థిని జూపూడి చైత్ర జెండాను ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి చైత్ర కృతజ్ఞతలు తెలిపి, గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తన సందేశాన్ని వినిపించారు. కళాశాలలోని వివిఆర్ స్టూడెంట్ ఫోర్స్, విజ్ఞాన జ్యోతి సాహితీ వనం, ఎన్ఎస్ఎస్ విద్యార్థి కూటముల ఆధ్వర్యంలో కళాశాలలోనే 25 విద్యార్థి కూటములు, ప్రొఫెషనల్ చాప్టర్లకు చెందిన సుమారు 350 మంది సభ్యులు సామాజిక అవగాహన పెంచే వివిధ ఇతివృత్తాలతో ఈ పేరేడ్ నిర్వహించి జండా వందనం చేశారు. విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో పోగొట్టుకున్న విలువైన వస్తువులను భద్రంగా తిరిగి ఇచ్చిన సిబ్బందిని గుర్తించి వారిని ప్రధానాధ్యాపకుని చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాధ్యాపకులు సిడి నాయుడు మాట్లాడుతూ విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని చేత గణతంత్ర దినోత్సవాన పతాక ఆవిష్కరణ చేయించడం తమ కళాశాలలో సంప్రదాయంగా ఉందని, ఈ క్రమంలోనే గత మూడు సంవత్సరాలలో 9.6 జిపిఏ సాధించిన చైత్ర ఈ 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ అపూర్వమైన అవకాశాన్ని సాధించిందన్నారు. కళాశాల సంచాలకులు బి చెన్నకేశవరావు మాట్లాడుతూ భారతదేశ గత సంవత్సరంలో సాధించిన చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్ 1, స్ఫూర్తిని, లింగ అసమానతను తగ్గించడానికి ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును ముఖ్యమైన మైలురాళ్లుగా ప్రస్తావించారు. దేశ పౌరులలో యువతరమే ఎక్కువ అని, ప్రపంచవ్యాప్తంగా అవకాశాలని అందిపుచ్చుకొని సాంకేతిక అభివృద్ధిలో భాగం కావాలని సూచించారు.

# 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈరోజు75వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా కొత్త ఎల్లయ్య మెమోరియల్ హై స్కూల్ మరియు జనరల్ బజార్ బెంగాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండాని గౌరవనీయులైన శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు,శ్రీమతి అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ గారు మరియు డివిజన్ నాయకులతో కలసి జాతీయ జెండా నీ ఎగరవేశారు తదనంతరం రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో,నల్లగుట్ట సాదిక్ బేకరీ,ఎంజీ రోడ్ చిత్రాని,నల్లగుట్టఆజంహోటల్,గైదిన్బాద్,కాచిబౌలి, వెంగళరావు నగర్,అంబేద్కర్ నగర్,హైదర్ బస్తి, జీరా బాలాజీ టెంపుల్,రాణిగంజ్ డిస్టలరీ రోడ్డు,రాణిగంజ్ లారీ అడ్డా,రాణిగంజ్ హిల్ స్ట్రీట్,పాన్ బజార్ ఆటో యూనియన్,పాన్ బజార్ డీసీఎం యూనియన్,ఓల్డ్ బోయిగూడా, కుర్మబస్తీ,కలాసిగూడ లో స్థానిక బస్తీవాసులు ఏర్పాటుచేసిన జాతీయ జెండాని,శ్రీమతి అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ గారు,డివిజన్ నాయకులతో కలిసి జాతీయ జెండాని ఎగరవేశారు మరియు కల్లాసిగూడ కమ్యూనిటీ హాల్లో మార్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు

# ఎల్ఐసి కాలనీ పార్కులో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



కాప్రా, కమేజర్న్యూస్ : అధ్యక్షుడు కిష్రనావు భారత జెండాను ఎగురవేసి, పూజలు చేసి, స్వీట్లు, అరటిపండ్లు పంచిపెట్టారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డు 4లోని పనస సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా ఉంటుంది. ఎల్ఐసి కాలనీ నివాసితులకు అధ్యక్షులు దుబ్బాక కిష్రనావు స్వాగతం పలికారు ప్రధాన కార్యదర్శి అనూప్ సి కపాడియా ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పథకాల అమలులో ముందజలో ఉంటాం

## - జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ - జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పథకాల అమలులో రాష్ట్రంలో ముందజలో ఉంటామని కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి పోలీసు వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వివిధ విభాగాల హెచ్.ఓ.డి లు గా పనిచేస్తున్న ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... బ్రిటిష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారని, ఆ పోరాటంలో అసువులు బాసిన వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని తెలిపారు.... మహాత్మాగాంధీ, జవహర్ నెహ్రూ, దాదాబాయ్ నౌరోజి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, బాలగంగాధర్ తిలక్, భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ మరెందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చిన గణతంత్ర రాజ్యంగా అవతరించిన నేటి రోజున గ్రేటర్ హైదరాబాద్ నగరం లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరించడం నా బాధ్యత గా భావిస్తున్నానని తెలిపారు. నగర ప్రజలకు అవసరమైన సౌకర్యాల కోసం చేసిన అభివృద్ధి పనులు అందుబాటులోకి తేవడం జరిగిందని, గతంలో ఎప్పుడూ లేని విధంగా తెలంగాణ సాధించుకున్న తర్వాతే నగరంలో ఆధునిక పద్దతిలో అనూహ్య వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సారథ్యంలో నగర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, గౌ.ముఖ్యమంత్రి సూచనలు, సలహాల మేరకు వినూత్న వ్యూహాత్మక పథకాల రూపకల్పన చేసి నగర వాసులకు ఇబ్బందులను తగ్గించేందుకు మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థ, సామాజిక ఆర్థిక పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందిన నగరాలకు దీటుగా ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేసి దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్ర రాజధాని నగరంగా కీర్తి ప్రతిష్టలు తేవాలనే సంకల్పంతో ముందుకు పోతున్న తరుణంలో అందుకు మనమందరం పూర్తి సహకారం అందించాలని కోరారు.

సాధారణ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగిందని, అందుకు అధికారులు విశేష కృషి, ప్రజల సహకారం తో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలన అందించాలనే సంకల్పంతో డిసెంబర్ 28 నుండి జనవరి 6 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేశారని, ఈ తరుణంలో గ్రేటర్ హైదరాబాద్ లో కూడా 5 గ్యారంటీలు అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వార్డు వారీగా ఒక్కొక్క లొకేషన్ లో 4 కౌంటర్లను ఏర్పాటు చేసి కౌంటర్ వద్దకు వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించడం జరిగిందని తెలిపారు. అభయహస్తం దరఖాస్తు లతో పాటుగా ఇతర వ్యక్తిగత సమస్యల పై వచ్చిన 5.73 వేల విన్నపాలను కూడా స్వీకరించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని తెలిపారు.ప్రజా పాలన సందర్భంగా అభయహస్తం దరఖాస్తులు నగర వ్యాప్తంగా ఉన్న 150 వార్డు లకు సంబంధించిన దరఖాస్తు లతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ కలిపి మొత్తం 19 లక్షల 6 వేల 137 రాగా ప్రభుత్వం నిర్దేశించిన కాలవ్యవధి కంటే ఒక రోజు ముందే అట్టి దరఖాస్తులను పారదర్శకంగా డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని తెలిపారు. అందుకు రాత్రింబవళ్ళు కృషి చేసిన జిహెచ్ఎంసి సిబ్బంది, అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే క్రమంలో భవిష్యత్తులో ప్రభుత్వం నిర్దేశించిన ఏ పనైనా చిత్తశుద్ధి, అంకిత భావంతో పని చేయాలని ఆశిస్తున్నానని తెలిపారు. నగర ప్రజల వ్యక్తిగత సామాజిక సమస్యల కోసం తిరిగి ప్రజావాణి కార్యక్రమం ను ఈ నెల 8వ తేదీన జోనల్, సర్కిల్ స్థాయి లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో మేయర్ గారు ఎల్ బి నగర్, డిప్యూటీ మేయర్ గారు సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం లో పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

జనవరి 22 నుండి హెడ్ ఆఫీస్ లో కూడా ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారం చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చడంలో జిహెచ్ఎంసి అగ్రభాగాన నిలిచేందుకు దృఢ సంకల్పం, సమన్వయంతో ముందుకు పోయేందుకు కృషి చేస్తామని తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్-2023 లో జిహెచ్ఎంసి కి 5 అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి సంవత్సరం వివిధ అంశంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో అవార్డు లు రావడం కార్మికుల సహకారం, అధికారుల కృషి ఎంతో ఉందని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు దక్కడం ప్రతి ఒక్కరి విశేష కృషి ఉందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో దేశంలో అత్యంత ప్రతిష్టమైన అవార్డుకు సమిష్టి కృషి తో ముందుకు పోవాలని కోరారు.

1. భారతదేశంలో 9వ క్లీన్ సిటీ 2. భారతదేశంలో 5 స్టార్ రేటింగ్ పొందిన చెత్త రహిత నగరం
3. తెలంగాణలో స్వచ్ఛ నగరం
4. తెలంగాణలో మొదటి 5 స్టార్ రేటింగ్ పొందిన నగరం (జనాభా 1 లక్ష)
5. వాటర్+ సిటీగా మళ్లీ ధృవీకరించబడింది.

ఇదే స్ఫూర్తితో హైదరాబాద్ నగరానికి ప్రతి ఏటా అవార్డుల దక్కించుకొనుటకు విశేష కృషి చేయాలని, అందుకు అధికారులు, కార్మికులు సమిష్టి కృషి తో పాటు ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా నగర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన 43 మంది అధికారులు, సిబ్బందికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రశంస పత్రాలు అందజేశారు. ఖేల్ రత్న అవార్డులు పొందిన క్రీడాకారులకు మెమోంటో లు, ప్రశంస పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఈవిడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, వెంకటేష్ దోత్రె, ఉపేందర్ రెడ్డి, యాదగిరిరావు, సరోజ, జయరాజ్ కెనడి, సిసిపి రాజేందప్రస్రాద్ నాయక్, హౌసింగ్ ఓ.ఎస్.డి. సురేష్ కుమార్, సి.ఈ దేవానంద్, సి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ పద్మజ, యు.బి.డి ఇంచార్జి అడిషనల్ కమిషనర్ సునంద, జాయింట్ కమిషనర్ మైఖేల్ బోస్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్.ఎన్.డి.పి సి.ఇ.కృష్ణ, ఈ.ఈ విద్యాసాగర్, ఏ.సి.పి సుదర్శన్, వాల్యుయేషన్ ఆఫీసర్ కులకర్ణి, సెక్రటరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో సమరయోధుల త్యాగ ఫలం. నేటి మన గణతంత్ర దినోత్సవ సంబరం

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

కాప్రా,మేజర్ న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉప్పల్ నియొజకవర్గం లోని పలు డివిజన్లు ఉప్పల్ హనుమ సాయి నగర్ ,సర్కిల్ఆఫిస్ ,మల్లాపుర్ ఎలిఫెంట్ సర్కిల్,రాములవారి గుడి ఆశోక్ నగర్, కాప్రా మున్సిపల్ ఆఫిస్ ,ఈసీయేల్ రోడ్ , ప్రెస్ క్లబ్ నాచారం రోడ్,ఆటో యూనియన్ కాలనీ, మైనార్టీ పాఠశాల నాచారం,హబ్సిగుడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం , జై జవాన్ కాలనీ లోని గణతంత్ర దినోత్సవం వేడుకల లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమం లో అధికారులు కార్పొరేట్లు ,మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.



# చేనేత కళాకారులకు ప్రభుత్వం ఎల్ల వేళలా అండగా నిలుస్తుంది : మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సోమాజిగూడ /మేజర్ న్యూస్ :చేనేత కళాకారులకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని, ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేతకళాకారులకు ప్రోత్సాహాన్ని అందించాలని రాష్ట్ర అగ్రికల్చరల్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన చేనేత ఎగ్జిబిషన్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. సిల్క్ మార్క్ తో నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకే అందిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు కృషిని అభినందించారు. మరిన్ని ప్రాంతాల్లో చేనేత ఉత్పత్తులను వినియెగదారులకు చేరువచేయాలని సూచించారు. ఇలాంటి వస్త్రప్రదర్శనల ద్వారా చేనేతకారులకు చేయూతను, వారి ఉత్పత్తులు నేరుగా వినియోగదారుకు చేరువ అవుతాయని అన్నారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80స్టాల్స్ లో ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ తెలిపారు. చెందేరి, ఇక్కత్, నానాయణపేట్, బెనారస్, కొలకతాకు చెందిన విభిన్నమైన అరుదైన చీరలను ఏర్పాటుచేశామన్నారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అరున్ కుమార్, డాక్టర్ ప్రవీన్ కుమార్ పాల్గొన్నారు. ఫిబ్రవరి 3 వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# మల్కాజ్‌గిరిలో ఘనంగా గణతంత్ర వేడుకలు



మల్కాజిగిరి మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలతోపాటు అన్ని డివిజన్ లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలకించారు. మల్కాజ్గిరి నేరేడ్మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపి సుధీర్ బాబు, ఆర్డిఓ కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో, డీసీపీ కార్యాలయంలో, తాసిల్దార్, సర్కిల్, ప్రభుత్వ ఆసుపత్రి , లలో ఆయా అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

**వివిధ పార్టీల ఆధ్వర్యంలో...** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, వివిధ డివిజన్ లలో బిజెపి కార్పొరేటర్లు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.

**★టిడిపి ఆధ్వర్యంలో..** తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరణం గోపి ఒగ్గు చంద్రశేఖర్ పిట్ల రామకృష్ణ శ్రీనివాస్ బీమ్ రాజ్ బిక్షపతి గౌడ్ నరసమ్మ మల్లేష్ రమేష్ రాజు గౌడ్ సుధాకర్ సుమన్ బాబు వరుణ్ భాస్కరాచారి శివ నరేష్ ఈశ్వర్ లక్ష్మణ్ మధు కృష్ణ ఖలీల్ గోపాల్ నర్సింగ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# స్వాతంత్ర్య సమరయోధులు చేసిన నిస్వార్థ త్యాగాల ఫలమే గణతంత్ర దినోత్సవం

## డా. సత్యం శ్రీరంగం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భారత ప్రజాస్వామ్య చరిత్రలో, స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత అత్యంత ప్రముఖమైనది గణతంత్ర దినోత్సవం అని, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన నిస్వార్థ త్యాగాల ద్వారా మన దేశం సార్వభౌమాధికారాన్ని సాధించిందని, ఇది దేశ చరిత్రలో చిరస్మరణీయమైనదని పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్, కైతలపూర్, బాలాజీ నగర్, అల్లాపూర్, ఫిరోజ్ గూడా, బేగంపేట డివిజన్ లలోని పలు ప్రాంతాలలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం, ప్రతి భారతీయుడి పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం అని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ చేతుల మీదుగా రచించిన రాజ్యాంగం ద్వారానే మన దేశంలో కుల, మత, వర్ణ, వర్గాలకు అతీతంగా ప్రజలందరికీ సమాన అవకాశాలు దక్కుతున్నాయని అన్నారు. రాజ్యాంగం భారత పౌరులకు వారి స్వంత ప్రభుత్వాన్ని ఎన్నుకునే అధికారాన్ని ఇచ్చిందని, ప్రజాస్వామ్యానికి మార్గం సుగమం చేసింది రాజ్యాంగమేనని అన్నారు. రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యం ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించడం, రాజ్యాంగం భారత దేశాన్ని సార్వభౌమ, సామ్య వాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ హరిచంద్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, టోచర్, జైపాల్, నర్సింగ్ రావు, జాన్ అబ్రహం, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్స్ మహిళా అధ్యక్షురాళ్లు రాధా, భారతమ్మ, మారుతి, షాలిని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ ముదిరాజ్, రాజ శేఖర్ రెడ్డి, అశోక్, అరుణ్ గౌడ్, హేమంత్, శేఖర్ గజానంద్, గూడెవు నాగ రాజు, నరేష్, సాదు ప్రతాప్ రెడ్డి, కలికోట బాలరాజు, పవన్, జిబిన్, కలికోట శంకర్, ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిపిఐ ఆర్.శంకర్ నాయక్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: సింగరేణి కాలనీలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సిపిఐ పార్టీ ఐఎస్ డివిజన్ కార్యదర్శి షేక్. మహమూద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సిపిఐ సీనియర్ నాయకులు ఆర్.శంకర్ నాయక్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది.సింగరేణి కాలనీ గిరిజన సమైక్య భవనం వద్దా సిపిఐ నాయకులు అంజయ్య, హరి నాయక్, సక్రీ భాయ్, హైదరాబాద్ ఆటో యూనియన్ కార్యదర్శి జంగయ్య, జమీర్, మహేష్, సిపిఐ నాయకులు కార్యకర్తలు స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు...

## సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ :: సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివచంద్ర చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలాపించారు.ఇన్స్పెక్టర్ శివచంద్ర తన స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించారు. సంతోష్ నగర్ పోలీసులు తమ పట్ల చూపిస్తున్న శ్రద్ధ మార్పులకు బాట వేసిందని వారు తెలిపారు.విద్యార్థులకు, రౌడీషీటర్లకు,సంతోష్ నగర్ పోలీసులు సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు సలీమ్ బైగ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు...



## నేటి యువత మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### సీఐ కృష్ణమోహన్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, నేటి యువత కృషి, పట్టుదల సమాజ మార్పుకు శ్రీకారంచుట్టాలని కూకట్పల్లి పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్పల్లి పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల యొక్క విశిష్టతని వివరించారు. కాలనీలో అన్ని రోడ్లను కలుపుతూ సీసీ కెమెరాలు అనుసంధిస్తే చక్కని సెక్యూరిటీతో పాటు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పోలీస్ స్టేషన్ అడ్మినిస్ట్రేషన్ ఎస్సై శ్రీ రామకృష్ణ సైబర్ క్రైమ్ మీద అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ క్రైమ్ బాధితులు ఉంటే 1930 కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయవలసిందిగా తెలియజేశారు. కాలనీ సభ్యులందరితో ఏమైనా లా అండ్ ఆర్డర్ ఇబ్బందులు ఉంటే తక్షణము సాయం చేయటానికి అందుబాటులో ఉంటామని వివరించారు. అనంతరం సిఐ, ఎస్ఐ లను జయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని యాదగిరి గౌడ్ సన్మానించారు.

## బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిక



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ నాయకుడు చున్నుపాషా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పాషా అన్నారు. శుక్రవారం ఢిల్లీ తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ రిపసెంటివ్ మల్లు రవి సమక్షంలో బీఆర్ఎస్ నాయకుడు చున్నుపాషా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లు రవి చున్నూ పాషాకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చూన్నూ పాషా తో పాటు నర్సింహా, టింకు, గోపాల్, చైతన్య, వహీద్ లు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చున్నుపాష మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఆయన పాలనలో రాష్ట ప్రజలకు మరింత సేవ చేయాలని పార్టీలో చేరానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్, తూము సంతోష్, సతీష్ గౌడ్, సచిన్, సుధాకర్ రెడ్డి, సునీల్, నరేష్, నహీం, మోసిన్ తదితరులు పాల్గొన్నారు..

## దేశ భక్తి పాటలు, నృత్యాలతో అలరించిన మహాగురు పాఠశాల విద్యార్థులు



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రహ్మత్‌నగర్ డివిజన్ హెచ్ఎఫ్‌నగర్‌లో ఉన్న మహాగురు పాఠశాల విద్యార్థులు విన్యూత రీతిలో తమ దేశ భక్తిని చాటుకున్నారు. ఉదయం పాఠశాల ప్రిన్స్‌పల్ సయ్యద్ అయూబ్ అలీ, వైస్ ప్రిన్స్‌పల్ నిషాద్ బేగం , టీచర్లతో కలిసి స్కూల్ ఆవరణలో విద్యార్థులు జాతీయ జెండాను ఆవిష్కరించి తమ వందనాన్ని సమర్పించారు. అనంతరం విద్యార్థి విద్యార్థినిలు ఆలపించిన దేశ భక్తి పాటలు వాటికి అనేగూనంగా చిన్నారులు చేసిన నృత్యాలు అటువైపు వెల్తున్న వాహానదారులు, పాదచారులకు స్వాతంత్ర సమరమోధులను గుర్తు చేశాయి. ఈ సందర్భంగా ప్రిన్స్‌పల్ అయూబ్ మాట్లాడుతూ పాఠశాల అనేది పిల్లలకు మంచి భవిష్యత్తుకు బాటలు వేయడం, విద్యతో పాటు దేశం యొక్క గత చరిత్ర అలాగే ఈ యుగంలో సైన్స్, టెక్నాలజీకి ఉన్న గుర్తింపును తెలియజేస్తు వారికి మార్గనిర్దేశం చేస్తున్నామని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లుకు ప్రజా చైతన్య అవార్డు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి .వెంకటేశ్వర్లు కు సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ నిర్వాహకులు ప్రజా చైతన్య అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షుడు గోపి, దైవజ్ఞ శర్మ , డాక్టర్ సోమేశ్వరరావు, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ, ఉప్పు సత్యనారాయణ, జాషువా ,రమేష్, డాక్టర్ విసి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు

## కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ రూపకల్పనలో అంబెద్కర్ కీలక పాత్ర పోషించారని, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 6వ డివిజన్ అంగన్వాడి స్కూల్లో స్థానిక కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహానీయులు డా. బీ ఆర్ అంబెద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరువుకుంటున్నామని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కృాఎషి చేసిన ఎందరో మహానీయులను స్మరిస్తూ, వారు అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలంతా నడుచుకోవాలన్నారు. అనంతరం ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, మహిళా నాయకులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ భవిష్యత్తుకు అంబేద్కర్ రాజ్యాంగమే మూలాధారం : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : భారతదేశ భవిష్యత్తుకు రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే మూలాధారం అని, ఈ రాజ్యాంగం అమలు వల్ల ప్రజలు స్వేచ్ఛా, సమానత్వ, స్వతంత్రాలతో, రాజ్యాంగ హక్కులతో జీవిస్తున్నారని, దీనికి ప్రధాన స్ఫూర్తి బాబాసాహెబ్ చేసిన తీవ్ర కృాఎషియేనని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల 132 డివిజన్ లోని వినాయక నగర్ లో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిపాలి : కార్పొరేటర్లు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భవిష్యత్ తరాల కోసం, బడుగు జీవుల రక్షణ కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరపాలని కార్పొరేటర్ రాఘవేంద్ర రావు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలో 191 ఎన్టీఆర్ నగర్ లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్ర రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులన్నారు. ఆయన భారతదేశ పునర్నిర్మాణ దృాఎష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల, యువ నాయకులు స్థానిక నాయకులు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమరులను స్మరించుకుందాం - దేశాన్ని గొప్పగా మార్చే విలువలను నేర్చుకుందాం

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటు మన దేశాన్ని గొప్పగా మార్చే విలువలను నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగన్నాదం పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవాంచ మురళిచారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస్చారి, మహిళా కార్యదర్శి బాణాల ఇందిర, చింతలపాడు నరహరిచారి తదితరులు పాల్గొన్నారు.



# సాయిగార్డెన్స్ కాలనీలో ఘనంగా గణతంత్ర వేడుకలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాయిగార్డెన్స్ కాలనీలో కాలనీ వాసులు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి కాలనీ వాసులకు మిఠాయిలు పంపిణీ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన జాతి నాయకుల స్ఫూర్తితో నేటి యువత దేశ అభ్యున్నతి కోసం ముందుకససాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కాలనీ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య, కాలనీ అధ్యక్షులు గన్న, వెంకటేష్, సునీత, శిరీష, వాణి, సతీష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలు

## పలు బస్తీలలో జాతీయ జెండాకు వందనం సమర్పించిన కార్పొరేటర్ సీఎన్.రెడ్డి



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని బస్తీలు, పాఠశాలలు త్రివర్ణ పతకాలతో రెపరెపలాడాయి. రాజీవ్గాంధీనగర్, ఇంధిరానగర్ ఫేజ్ 2, అంజయ్యనగర్, ఎస్పీఆర్హిల్స్, రహ్మత్నగర్, కార్మికనగర్ బస్తీలలో ఏఐసీసి కోఆర్డీనేటర్ నుమాన్ మహ్మద్ తో కలిసి స్థానిక కార్పొరటేర్ సీఎన్.రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఆరోగ్యనగర్లోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి సీఎన్.రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకొని వారికి పండ్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెంట్రింగ్ అసోసియోషన్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియోషన్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్రం కోసం మన పోరాట యోధులు అందించిన సేవలను గుర్తు చేసుకొని వారిక జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ అధ్యక్ష్యులు అహ్మద్, కమిటీ సభ్యులు విట్టల్, ముజీబ్, యాదగిరి, ఫారుఖ్, రహీం, రాజు గౌడ్, రమేష్ నాయక్, తుకారాం, బీమయ్య , కాంగ్రేస్ నేతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వివిధ సంఘాల నాయకులతో కలిసి 75వ గణతంత్ర వేడుకలలో పలు పంచుకున్న బహుజన సమాజ్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు దోరపల్లి రమేష్ . కార్యక్రమం లో పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమర్ ,కోశాధికారి రఘునాథ్, బంజారాహిల్స్ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణుమూర్తి, కార్యదర్శి బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా తమ ఇంటి పై శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించిన అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు

# విజ్ఞాన ఆలోచన కేంద్ర బిందువు భారత రాజ్యాంగం

- ఎందరో త్యాగధనుల పోరాట ఫలితం భారత స్వాతంత్ర్యం
- రాజ్యాంగం అమలుపరచుకున్న అద్భుతమైన రోజు రిపబ్లిక్ డే
- విద్యార్థులు గత చరిత్రను తెలుసుకొని భావితరాల వైపు వెళ్లాలి
- ఎస్ఎస్‌డి గ్రామర్ హైస్కూల్ డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: విద్యార్థులు గత చరిత్రను తెలుసుకొని సామాజిక స్పృవిహతో ముందుకు సాగితే భావిభారత పరులు అవుతారని ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆల్విన్ కాలనీ ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్/కిడ్స్ అండ్ కీయన్స్ స్కూల్ లో కరస్పాండెంట్ సురభి రవీందర్ రావు తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులపై వెన్ను తిరగకుండా పోరాటం చేసిన విరోచిత చరిత్రకు తార్కాణం భరత స్వతంత్రం అన్నారు. మేధావుల ఆలోచనతో స్వతంత్ర స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రాసుకున్న అమలుపరచుకున్న అతి పవిత్రమైన రిపబ్లిక్ డే అని అభివర్ణించారు .భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం మేధావుల సూచనతో స్వదేశంలో రాజ్యాంగాన్ని రూపొందించుకొని అమలుపరిచిన శుదినం – శుభదినం గణతంత్ర దినోత్సవం అన్నారు. ఎందరో త్యాగదనుల కృాషి ఫలితంగా సిద్ధించిన భరత పోరాటంలోదేశభక్తి అందరిలో ఊపిరై నిలవగా భరతమాత గుండెల్లో మువ్వన్నెల జెండా ఎగరగా భారత జాతి ఖ్యాతి కీర్తించిందన్నారు. చెరసాలలో చిక్కి న్నోళ్లను, ఉరికంబ మెక్కిన్నోళ్లను స్మరించుకోవడం భరతజాతి గొప్పతనం అన్నారు. ఎన్నిజన్మలెత్తినా తీర్చుకోలేని వీరి రుణం, కులమతాల, వర్గాల ప్రతీకగా స్వాతంత్ర్యసాధనలో తెగింపుతో త్యాగమై నిలిచారు. ఎందరో త్యాగాధనుల ప్రాణాలను వదిలిన వుణ్యభూమి తెల్లవారి కుటిల నీతి ఉక్కుపాదాల క్రింద ఎందరెందరో అమరులయ్యారు. గాయమైన కాయాన్ని చూసి కాలం కన్నీరు కార్చింది! తెల్లోల ఆగడాలకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. చూవులను మోయలేని, గుబ్బవు డెక్కల కింద నలిగిన భరతజాతి. నిశ్చలంగా నిర్భయంగా నిలబడిన త్యాగధనులు ఎంతో గొప్ప వారిని కీర్తించారు. జీవితం పోయినా పట్టు విడువని పరాక్రమవంతులు భారతీయులు, మహాత్ములు ఎందరెందరో నేలకు ఒరిగారు! నెత్తుటితో తడిసిన ఈనేల పైనే భారత జాతి ఖ్యాతి నిలిపిన తేజం. ఈదేశం గాలి పీల్చిన ప్రతిఒక్కరికీ ఓ చైతన్య స్ఫూర్తి రగిలిస్తోంది.. ఈ నేలపై ఉన్న ప్రతివ్యక్తిలో పౌరుషం ఉప్పొంగిందని, ఓ అద్భుత ఘడియలు గతాన్ని తవ్వితే ఘనకీర్తి ఎంతో నాడు కర్తవ్యానికి కట్టుబడి పని చేసిన త్యాగశీలులు ఎందరో. దేశం కోసం ముందుకు నడిపించింది. తెగువతో కదంతొక్కారు రణం వైపు నినాదం యుద్ధభేరి మ్రోగింది విజయం వెనుక పరుగులు తీశారు,తెల్లవారిని తరిమికొట్టారు.

# రాజ్యాంగం స్ఫూర్తితో ప్రతి పౌరుడు బాధ్యతగా మెలగాలి

### కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎన్నో సమావేశాలు, చర్చలు, పోరాటాల తర్వాత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, రాజ్యాంగం స్ఫూర్తితో ప్రతి పౌరుడు భాధ్యతగా మెలుగుతూ సమాజంలో ఈ స్ఫూర్తిని పరిరక్షించేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండాలని కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలో శ్రీనివాస్ నగర్ లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్ర రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను పరిరక్షిస్తూ సమాజంలో శాంతి భద్రతలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల, యువ నాయకులు స్థానిక నాయకులు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



# అమరుల స్ఫూర్తిని అందిపుచ్చుకుందాం

- దేశ అభ్యున్నతికి ముందుకు సాగుదాం
- బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దేశ స్వాతంత్ర్యంతో పాటు దేశ అభ్యున్నతి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులను స్మరించుకోవడంతో పాటు వారి స్ఫూర్తిని అందిపుచ్చుకోవడం ద్వారా దేశ అభ్యున్నతి కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్–3, సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, వైదేహినగర్, శ్రీపురం కాలనీ, పివిఆర్ కాలనీ, గాయత్రినగర్ ఫేస్–2, సౌభాగ్యనగర్, శ్రీనివాసకాలనీ, పద్మావతీ కాలనీ, జక్కిడినగర్, బాలాజీనగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంబంధిత కార్యాలయాల్లో తమకు అప్పగించిన విధులను ఎంతో సత్ప్రవర్తనతో,అంకితభావంతో నిర్వహించిన వారి పనితీరును గుర్తించి జిల్లా కలెక్టరేట్ తరపున అందజేసే ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా ప్రత్యేకంగా చార్మినార్ మండల తహసిల్దార్ కె. నిహారిక గణతంత్ర దినోత్సవ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## రాజ్యాంగ రూపకర్తగా
# అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోయారు

### శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోయారని, భారతదేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చి దేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చారని శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుండిగల్ పురపాలక చైర్–పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి గండిమైసమ్మలోని మునిసిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి, గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపుర్ క్రిష్ణ, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం వివిధ ప్రాంతాలలో నిర్వహించిన వేడుకలలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. సనత్ నగర్ డివిజన్‌లోని శ్యామలకుంట లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా ఆదిత్య నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి, బిఆర్ఎస్ డివిజన్ అద్యక్షులు కొలను బాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శేఖర్, నాయకులు షాబాద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని సింగాడకుంట, గౌరీ శంకర్ కాలనీ బంజారా హిల్స్ (వెంకటేశ్వర నగర్ డివిజన్) లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు బహుమతులను అందజేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్) కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. **సోమాజిగూడ/మేజర్ న్యూస్:**

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల వల్ల దేశానికి స్వాతంత్రం వచ్చింది :పన్నాడి రమేష్





కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వల్లనే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని నారాయణఖేడ్ నియోజకవర్గం మాసంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాడి రమేష్ తెలిపారు. మాసంపల్లి ప్రభుత్వ పాఠశాలలో 75వ భారత గణతంత్ర దినోత్సవము సందర్భంగా జరిగిన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్సులు, షీల్డు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని అన్నారు . సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 74 ఏళ్ళుపూర్తి చేసుకొని75 వ వసంతం లోకి అడుగు పెడుతున్నామని తెలిపారు . మాసంపల్లి ప్రజలకు 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే అది రాజ్యాంగం మనకు కలిపించిన హక్కు అని రమేష్ అన్నారు. అలానే ప్రతి ఒక్కరు రాజ్యాంగం రచించిన పెద్దలను గుర్తుచేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడి గంగారం , పన్నాడి రాజు, పన్నాడి నాగరాజు , మాజీ సర్పంచ్ గోపాల్, వార్డ్ మెంబర్ శ్రీనివాస్, కురుమ శంకర్ పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న మనోజ్ రెడ్డి

### అందజేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : వైద్య వృాఎత్తిలో ఉత్తమ సేవలను అందించినందుకు గాను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డును డాక్టర్ మనోజ్ రెడ్డి అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కోటిలోని రీజనల్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ (ఆర్ ఎఫ్ డబ్లు టీ సి )లో పనిచేస్తున్న డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ అవార్డు తన బాధ్యతలను మరింత పెంచిందని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన ఉన్నత అధికారులు, తోటి డాక్టర్లు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కృాఎతజ్ఞతలు తెలిపారు.

## 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించుకొన్న ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జనవరి 26 వ తేదీ దేశ వ్యాప్తంగా ఎంతో సంబరంగా జరుపబడుతున్న 75 వ గణ తంత్ర్యదినోత్సవ సందర్భంగా హైదరాబాదులోని ఆమీర్ పేటలో ఉన్న ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ లో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన డా. షేక్ సర్దార్, ఛీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా డా. షేక్ సర్దార్ మాట్లాడుతూ ఆస్టర్ డియం హెల్త్ కేర్ లో భాగమైన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ నగరంలోని ప్రజలకు అత్యున్నత శ్రేణి వైద్య సేవలను అందించడంలో ఎంతో ముందంజలో ఉందని వివరించారు. అనంతరం కార్యక్రమంలో ఆస్టర్ డియం హెల్త్ కేర్ వ్యవస్థాపకుడు డా ఆజాద్ మూపెన్ సందేశాన్ని చదివి వినిపించారు. 7 దేశాలలో 34 హాస్పిటల్స్, 133 క్లినిక్ , 502 ఫార్మసీలు, 251 ల్యాబొరేటరీలు నిర్వహిస్తున్న ఆస్టర్ డియం హెల్త్ కేర్ నేడు ఆసియాలో అత్యున్నత శ్రేణి వైద్య సేవల సంస్థగా ఎదుగుతోందని డా. ఆజాద్ మూపెన్ అన్నారు. భారత ప్రధాని ఎంతో దార్శనికతతో ప్రవేశ పెట్టి ఆయ్యుష్మాన్ భారత్ క్రింద అందుబాటైన ధరలలో ఆరోగ్య సేవలను అందించడంలో ఆస్టర్ డియం హెల్త్ కేర్ ముందంజలో ఉంటుందని తెలిపారు. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి, రోగులు, వారి కుటుంబ సభ్యులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డా. షేక్ సర్దార్, ఛీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ శ్రీ ప్రశాంత్, ఫైనాన్స్ విభాగాధిపతి, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వై సుధ, మేనేజర్, హెచ్ ఆర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్– నజీర్ ఖాన్, ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ తో పాటూ పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చంపాపేట్ డివిజన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. డివిజన్ పరిధిలోని చంపాపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాధవ నగర్ కమ్యూనిటీ హాల్, బైరమల్ గూడా ప్రాథమిక పాఠశాల, బైరమల్ గూడా చౌరస్తా,కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ గాంధీ విగ్రహం, లక్ష్మి గణేష్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, చంపాపేట్ కే.కే కుంట, సి.ఐ.టి.యు యూనియన్ డ్రైవర్ అసోసియేషన్ చంపాపేట్ కార్యక్రమంలో పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండా ఆవిష్కరించిన వంగా మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చంపాపేట్ సి.ఐ.టి.యు యూనియన్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ జి బాలకృాఎష్ణ వైస్ ప్రెసిడెంట్ జి జ్ఞానేశ్వర్చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి గారు, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి,లింగాల దశరథ్ గౌడ్,సుంకరి రమేష్ గౌడ్,శేఖర్ గౌడ్, శ్రవణ్ కుమార్, కృాఎష్ణారెడ్డి, తిరుపతి,కృాఎష్ణ గౌడ్, రాజేష్, పాశం శ్రీశైలం, అనిల్, కళ్యాణ్, అంజి,యోగి రాజ్, శేఖర్ మరియు కాలనీవాసులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం కళాశాలలో జాతీయ జెండా రెపరెపలు

**-ఆకట్టుకున్న ఎన్ సి సి క్యాడేట్ల పెరేడ్**

**- ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎంపికైన నిజాం కళాశాల విద్యార్థులు**



హిమాయత్ , నగర్ మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాం కళాశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా .బి. బీమా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బీమా మాట్లాడుతూ... రాజ్యాంగం విలువలను కాపాడుకుంటూ దేశ ప్రగతికి కృాఎషి చేయాలని విద్యార్థులను కోరారు. సామాజిక సేవలో పాల్గొంటున్న ఎన్ ఎస్ ఎస్( నేషనల్ సర్వీస్ స్కీమ్) విద్యార్థులకు అలాగే ఉత్తమ పనితీరు కనబరిచిన పలువురు కళాశాల అధ్యాపకులకు, సిబ్బందికి నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి .బీమా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి . ఉపేందర్ రెడ్డి, ఇగ్నో కోఆర్డినేటర్ డాక్టర్ కలీం, జువాలజీ హెడ్ డాక్టర్ రాధాకృాఎష్ణ , ప్రొఫెసర్ ఆర్తి అగర్వాల్, ఎన్ సి సి ఏ ఎల్ ఓ ప్రొఫెసర్ గంగాధర్, సి టి ఓ డాక్టర్ నవీన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మంజుల , కేర్ టేకర్ ఎల్. నవీన్, ప్రోగ్రామర్ గిరి తదితరులు పాల్గొన్నారు. నిజాం కళాశాలలో ఎన్ సి సి క్యాడెట్లు ప్రదర్శించిన పెరేడు అందర్నీ ఆకట్టుకుంది. రిపబ్లిక్ డే సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా ఎన్ సి సి క్యాడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వో సి కోఆర్డినేటర్ డాక్టర్ డి .తిరుపతి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మంజుల, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మార్కండేయ, వార్డెన్స్ డాక్టర్ మచ్చ రమేష్, డాక్టర్ సూర్జిత్, డాక్టర్ శుభదా, పి ఆర్ ఓ డాక్టర్ సిహెచ్. పరందాములు కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రతిభ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అనంతరం నిజాం కళాశాల బాలుర హాస్టల్ తో పాటు బాలికల హాస్టల్ లో, ఎన్ సి సి ఆఫీస్ వద్ద ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశ రాజధాని రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొన్న కళాశాల కు చెందిన ఇద్దరు ఎన్ సి సి క్యాడేట్లు వి స్రవంతి (బీ ఏ), టి విజయ్ (బి ఏ ) కు రూపాయలు 10 వేలు చొప్పున నగదు బహుమతులు ప్రకటించారు.

## జెండా పండుగ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎ ల్బీ న ్ గ ్ ం ్ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం, కొత్తపేట, హస్తినవురం, చంపాపేట లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్తీలోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కన్నారావు, వనం అంజనేయులు , యాదగిరి మేస్త్రి , శ్రీనివాస్ రెడ్డి, వీరేశం ,ఎల్లారెడ్డి ,మహిళా నాయకురాళ్లు ప్రభావతి, సులోచన, సావిత్రమ్మ, సౌజన్య, శ్రావణి యూత్ కాంగ్రెస్ నేతలు ఎండి వసీం, జే .ఓంకారయ్య, నవీన్ రెడ్డి ,సాయి ,మాణిక్యం బస్తీ నేతలు రామకృాఎష్ణారెడ్డి ,గడ్డం రాజేశ్వర్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ పటేల్ ,వీరబాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ లో 75వ గణతంత్ర దినోత్సవం



జుబ్లీహిల్స్: మేజర్ న్యూస్:75 వ గణతంత్ర దినోత్సవాలను బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హాస్పిటల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా జెయస్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు నెహ్రూ, వల్లభ్ భాయి పటేల్, సుభాష్ చంద్ర బోస్, అంబేద్కర్ లాంటి నాయకులు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భిన్న సంస్కృాఎతులు కలగలసిన భారత దేశానికి చక్కటి రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. రోగులకు అత్యున్నత స్థాయి సేవలను అందించంలో సిబ్బంది నిరంతరం కృాఎషి చేయాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు జెయస్ ఆర్ ప్రసాద్ మిఠాయిలు, చాక్లెట్లు పంచిపెట్టారు. అంతకు ముందుగా సంస్థ ఆవరణలో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు బసవతారకం విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు, జెయస్ ఆర్ ప్రసాద్, సీఈఓ డా. కె కృాఎష్ణయ్య, మెడికల్ డైరెక్టర్, డా. టియస్ రావు, మెడికల్ సూపర్నింటెండెంట డా. ఫణికోటేశ్వర రావు, ఆసోసియేట్ డైరెక్టర్, అకడమిక్స్ మరియు యాడ్ లైఫ్ డా. కల్పనా రఘునాద్,బిహెడ్, సోషల్ వర్కర్స్ విభాగం, హరితలతో పాటూ పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, నర్సింగ్ కళాశాల మరియు స్కూలు విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు
# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- ఓటు ఉన్నవారు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి
- తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది
- బిజెపి సీనియర్ నాయకురాలు నాగ పరిమళ



కె పి హెచ్ బీ కాలనీ మేజర్ న్యూస్: 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేయించుకొని ఎన్నికల సమయంలో ఓటు వేసి సమాజానికి ఉపయోగపడే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని బిజెపి సీనియర్ నాయకురాలు నాగ పరిమళ అన్నారు. 14వ సావిత్రిబాయి పూలే ఫౌండేషన్, ఎంబీసీ అండ్ డీ ఎన్ టి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఓటర్స్ డే సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగ పరిమళ మాట్లాడుతూ సమాజంలో చదువుకొని వ్యవస్థను మార్చాలి అన్నటువంటి వ్యక్తులే ఓటు వేయకపోవడం మూలంగా సరైన పాలకులు సమాజానికి రాలేకపోతున్నారన్నారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ వృాఎత్తుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, సాంకేతిక నివుణులు, పారిశ్రామికవేత్తలు, కవులు, కళాకారులు, రంగస్థల కళాకారులు, మహిళలు 36 మందిని సన్మానించడం ఆహ్వాన కమిటీ ఘనంగా సన్మానించింది. ఆహ్వాన కమిటీ మినగ గోపి బోయ, కుందరం గణేష్ చారి, గగనం వెంకటస్వామి, సిహెచ్ సురేందర్ జి ఆరెకటిక, జై హింద్, పరమేశ్వరి, గాజుల మధులత, అర్చన అగర్వాల్, మేకల అరుణ రాణి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు.. బలహీన వర్గాల గొంతుక : కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు.. బలహీనవర్గాల గొంతుక, అణగారిన జాతుల ఆశాజ్యోతి అని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ విలేజ్ అభయాంజనేయ స్వామి ఆలయం దగ్గర జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీ కాలనీలో వివిధ బస్తీల్లో, అంబేద్కర్ విగ్రహం దగ్గర, 11వ డివిజన్ కొలన్ తులసి రెడ్డి పార్క్, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2, 13వ డివిజన్ ఫేస్ 1, 14 వ డివిజన్ బాలాజీ కాలనీ, బండారి లేఔట్ చౌదరి సూపర్ మార్కెట్, రాజీవ్ గృాఎహకల్ప లోని వివిధ బ్లాక్ లలో ప్రగతి నగర్ 22వ డివిజన్ ప్రగతి సెంట్రల్ స్కూల్, సైదప్ప బస్తి, 191 డివిజన్, వివిధ డివిజన్ / కాలనీలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తెలంగాణలో 10 సంవత్సరాల దొరల గడియల పాలన నుంచి విముక్తి కలిగి మొదటి గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.



## దర్శకుడు సాయి రాజేష్‌కు ప్రతిష్టాత్మక హెచ్‌ఎం రెడ్డి అవార్డు ప్రదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమూకీ చిత్రాల నుంచి తెలుగులో తొలి తొలి టాకీ ని అందించిన మహానుభావులు, టాకీ పితా మహులు హెచ్.ఎం రెడ్డి అని ప్రముఖ దర్శక నిర్మాత ఉమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. గురువారం సాయంత్రం రవీంద్రభారతిలో ప్రముఖ సంస్థ ఆకృతి ఆద్వర్యంలో తొలి తెలుగుటాకీ దర్శక నిర్మాత హెచ్.ఎం.రెడ్డి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ముప్పై ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ప్రతిష్టాకర హెచ్.ఎం.రెడ్డి అవార్డును 2023 సంవత్సరానికి గాను ప్రముఖ దర్శకుడు,జాతీయ అవార్డు గ్రహీత సాయి రాజేష్‌కు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భరద్వాజ మాట్లాడుతూ మంచి చిత్రాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని, బేబీ చిత్ర విజయంతో సాయి రాజేష్ నిరూపించారన్నారు. తెలుగు సినిమాలు మంచి ఇతివృత్తంతో నిర్మించబడుగతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు తెచ్చుకోవడం ఆనంద దాయకమన్నారు. నేర హింసప్రేరేపించే చిత్రాలకు దూరం ఉండాలన్నారు. యువతను మంచి మార్గంలో నడిపంచే చిత్రాలు రావాల్సిన అవసరం ఉందని సూచించారు. విశిష్ట అతిదిగా విచ్చేసిన ఐ డ్రీమ్ ఛానెల్ ఛీఫ్ ఎడిటర్ నాగేంద్రకుమార్ సాయిరాజేష్ సృజనాత్మకతను వివరించారు. సీల్ వెల్ కార్పోరేషన్ ఎండి బండారు సుబ్బారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మోడల్ స్కూళ్ల చైర్మన్ సిరిపురం సత్యానారాయణ, జూబ్లి హిల్స్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్‌రావు, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆకృతి సుధాకర్, మోహనకృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మార్పుకు దోహదం చేసే అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి : జగదీశ్వర్ గౌడ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సామాజిక మార్పుకు దోహదం చేసే అనేక అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం 75వ రిపబ్లిక్ డే సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ లోని వివేకానంద నగర్ కమాన్ వద్ద గల ఆటో స్టాండ్ లో జాతీయ జెండ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, ఉప్పల ఏకాంత్ గౌడ్, విద్యకల్పన గౌడ్, భాషిపాక యాదగిరి, అల్వాల్ భాస్కర్, పల్నాటి అశోక్, బసంత్ రాజ్, సాబన్న, గోపాల్, గణేష్ గౌడ్, జితేందర్, అల్వాల్ రమేష్, దయాకర్ రెడ్డి, వెంకన్న, ఆటో స్టాండ్ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి లోకేష్, తిరుపతి, ఆటో స్టాండ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం

### శ్రీ వేంకటేశ్వర కిరాణా స్టోర్స్ ప్రారంభోత్సవంలో గొర్రెకంటి వెంకటేష్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా ఉన్నతులుగా ఎదగాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు గొర్రెకంటి వెంకటేష్ తెలిపారు. నగర శివారు ప్రాంతంలోని గుర్రంగూడ గ్రామ పంచాయితీ వద్ద మొగిళ్ల సాయికుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వేంకటేశ్వర కిరాణా స్టోర్స్‌ను వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం సాగుతుందని వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. పెరుగుతున్న పోటీ వ్యాపారంలో వినియోగదారులకు శ్రీ వేంకటేశ్వర స్టోర్స్ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తుందనే నమ్మకం కలిగే విధంగా నాణ్యమైన వస్తువులు అందజేయాలని తెలిపారు. యజమాని మొగిళ్ల సాయి కుమార్ మాట్లాడుతూ గుర్రంగూడ ప్రాంత వాసులకు హోల్ సేల్ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందించాలనే సంకల్పంతో హోల్ సేల్ కిరాణా స్టోర్స్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం. కిరణ్, యం. స్వరూప, యం. సంగీత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

### మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ చౌరస్తా, ఆటో యూనియన్, సాహెబ్‌నగర్ బతుకమ్మ కుంట, ఆర్యభట్ట పాఠశాల, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, భాగ్యలత ఆటో యూనియన్‌ల ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో యువత దేశాభ్యున్నతి కోసం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఆర్యభట్ట స్కూల్ ప్రిన్సిపాల్ మాధురిదేవి, ముద్దగౌని భాస్కర్‌గౌడ్, ముద్దగౌని నారాయణదాసుగౌడ్, ఖాన్, ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్, చిరుమర్తి శేఖర్, పారంద జగ్‌మోహన్, కొంగరి మహేష్, పద్మనాయి, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌ఆనంద్, ప్రసాద్, సత్యనారాయణ, సునీత, వరలక్ష్మి, యాదయ్య,జంగయ్య, సత్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ భవన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



చార్మినార్ , మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని దూద్ బౌలి ఎక్స్ రోడ్ లో గల వాసవీ భవన్ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆశిర్త హోం అండ్ రౌండ్ స్కూల్ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లాంగో నోట్ బుక్ తోపాటు కాంపెక్స్ బాక్స లను విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆనంద్ గుప్తా, వెంకటాచలం కుమార్, శశిరాజ్, సుమీత్, ఆజయ్, లక్ష్మణ్, ధనరాజ్, సుధాకర్, కృాఎష్ణ వేణి. రాధిక. స్వప్న. పద్మలతోపాటు వాసవీ భవన్ సభ్యులందరూ.పాల్గొన్నారు.

## వినూత్నంగా భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్న అనురాగ్ విశ్వవిద్యాలయం






హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణా యొక్క మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయం, అనురాగ్ విశ్వవిద్యాలయం మన దేశం యొక్క 75వ గణతంత్ర దినోత్సవాన్ని వినూత్నంగా జరుపుకుంది, ఇది 75 సామాజిక ప్రభావ ప్రాజెక్టులను ప్రదర్శించే ప్రత్యేక చొరవ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను ప్రారంభించింది. పతాకారోహణం, గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం రిజిస్ట్రార్ ప్రొ.బాలాజీ ఉట్ల ఈ విషయాన్ని వెల్లడిస్తూ, సైన్స్ అండ్ టెక్నాలజీ మానవులకు జీవితాన్ని సులభతరం చేస్తుంది, మరింత సౌకర్యవంతంగా చేస్తుంది. ఇవి సమయం, డబ్బు రెండింటినీ ఆదా చేస్తాయి. అవి మానవజాతి అభ్యున్నతికి తోడ్పడతాయి. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమాజంలోని కొన్ని సమస్యలను పరిష్కరించే తదుపరి ఉత్తమ ఆలోచనలను ఆవిష్కరించడానికి విద్యార్థులకు వేదికను సృష్టించడం కంటే మెరుగైన వేడుక ఏముంటుంది అని అడిగారు? అంతకుముందు వివిధ కార్యక్రమాల్లో విజేతలకు అవార్డులు అందించిన వెంటనే విద్యార్థులనుద్దేశించి రిజిస్ట్రార్ మాట్లాడుతూ మీరు సమస్యలను పరిష్కరించేవారుగా ఉండాలి తప్ప సమస్యల సృష్టికర్తలుగా ఉండకూడదు. మేము మిమ్మల్ని రాంటర్ల దేశంగా అనగా దేశానికి సమస్యలు సృష్టించే వారుగా చూడాలనుకోవడం లేదు. బదులుగా, మీరు ప్రజా సమస్యలను గుర్తిం చేవారుగా పరిష్కారకర్తలుగా ఉండాలని మేము కోరుకుంటున్నాము. ఈ సిరీస్‌లో మొదటిది ఈ 'ప్రాజెక్ట్ ఎక్స్‌పో' విద్యార్థులు మనం జీవిస్తున్న సమాజంలోని సమస్యలను గుర్తించి, ఆపై పరిష్కారాన్ని ప్రతిపాదించే అవకాశం. ప్రపంచంలోని ఇతరులనుండి మిమ్మల్ని భిన్నంగా ఉంచేది, విలువైనది పరిష్కారాలు అందించే నైపుణ్యం ఇదే అని విద్యార్థులకు చెప్పారు. మీ తక్షణ పోటీ మీ తరగతి గది కాదు, చైనా, వియత్నాం, యూరోపియన్ దేశాలు. మీ తక్షణ పోటీ మరొక దేశం, మరియు మీ అవకాశాలు, భోజనాలు మరియు మీ ఉద్యోగాలను లాక్కోవడానికి మీరు వారిని అనుమతించకూడదు. ప్రొఫెసర్ బాలాజీ తన అభిప్రాయాన్ని వివరిస్తూ, ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీదారు అయిన, పర్సనల్ కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్ కంప్యూటర్లు, కంప్యూటర్ పెరిఫెరల్స్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ల అమెరికన్ తయారీదారు . అనే రెండు కంపెనీల ఉదాహరణలను అందించారు. భారతదేశంలో యొక్క కాంట్రాక్ట్ తయారీదారు 50 బిలియన్ మార్కెట్ విలువను కలిగి ఉంది. 3 మార్కెట్ విలువ 3 ట్రిలియన్లను కలిగి ఉంది. దీని మార్కెట్ విలువ భారతదేశ జిడిపికి దాదాపు సమానం. ఆపిల్ ప్రపంచంలోనే మొదటి 3 ట్రిలియన్ కంపెనీ. ఈ రెండు కంపెనీల మధ్య ఏది ఎక్కువ విలువైనది? అని ప్రొఫెసర్ బాలాజీ సభను కోరారు. ఇన్నోవేషన్ (సృజనాత్మకత) , ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ( మేధో సంపత్తి), ప్రాబ్లమ్ సాల్వింగ్ ఎబిలిటీ(సమస్యల పరిష్కారం చేసే సామర్థ్యం) ద్వారా మాత్రమే యాపిల్ ఇంక్.కి మాత్రమే సాధ్యమైంది కాబట్టి, సమస్య పరిష్కార ఆలోచనా ధోరణిని కలిగి ఉండండి అని ఆయన సమావేశానికి తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాలాజీ ఉట్ల డీన్‌లు, విభాగాధిపతులతో కలిసి కళాశాలలోని ఆయా విభాగాల్లో ప్రాజెక్ట్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఇకపై వార్షికంగా నిర్వహించే ప్రాజెక్ట్ ఎక్స్‌పో గురించి ప్రొఫెసర్ బాలాజీ మాట్లాడుతూ గత ఆగస్టు 15 వేడుకల సందర్భంగా నేను అన్ని విభాగాలకు ఈ ప్రాజెక్ట్‌లో దాదాపు అసాధ్యమైన పనిని ఇచ్చాను. నా పిలుపుకు ప్రతిస్పందనగా, వారు 160కి పైగా ఐడియాలతో వచ్చారు, వాటిలో 120 షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయి. ఇవన్నీ ఇప్పుడు ప్రదర్శింపబడుతున్నాయి. ఇందులో 75 ప్రధాన ఆలోచనలు ఉన్నాయి. వీటిని 29వ తేదీ నుంచి ప్రజలకు ప్రదర్శిస్తామని తెలిపారు.

## శ్రీచైతన్యలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్థానిక జూబ్లీహిల్స్‌లోని శ్రీచైతన్య సిబిఎస్ఇ పాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ప్రిన్సిపాల్ నిరోష జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం హాజరైన అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థుల సమక్షంలో జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల్ని, ఆదర్శభావాల్ని ప్రతి ఒక్కరూ ప్రేరణగా తీసుకోవాలని, సువిశాల భారతావనిలో, దాని నిర్మాణంలో యువత ప్రాధాన్యత ఎంతో ఉందని, యువత చేతుల్లోనే భారత దేశ బంగారు భవిత ఉందని, నేటి బాలలుగా ఉన్న విద్యార్థులంతా విద్యార్థి దశనుంచే దేశభక్తిని, అంకిత భావాన్ని అలవర్చుకొని అభివృద్ధి పథంలో సాగాలని ఆకాంక్షిస్తూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాభినందనలు తెలిపారు. ఈసందర్భంగా దేశభక్తి నేపథ్యంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈసందర్భంగా గణతంత్ర దినోత్సవంలో జరిగిన ప్రధానమైన వక్తృత్వ, వ్యాస రచన పోటీల్లో పాల్గొని విజయం పొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది. ఈకార్యక్రమంలో ఎజిఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, కోఆర్డినేటర్ జయకుమార్, డీన్ శ్రీనివాస్, సివిల్స్ ఇన్‌చార్జి ప్రణీత్, అధ్యాపక బృందం, ప్రైమరీ ఇన్‌చార్జి సునీత, అధ్యాపకేతర బృందం, పిఇటిలు పాల్గొన్నారు. ప్రైమరీ ఇన్‌చార్జి సునీత వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## నగర పోలీస్ కమీషనరేట్‌లో జాతీయ జెండాను ఏగురవేసిన జాయింట్ సి.పి. జె. పరిమళ హన నూతన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోని టి.ఎస్. ఐ.సి.సి.సి.బిల్డింగ్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాయింట్ సి.పి. అడ్మిన్ జె. పరిమళ హన నూతన్ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమీషనరేట్ కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు,మనదేశానికి స్వాతంత్ర్యం రావడానికి దేశంలోని ప్రతి పౌరుడు కల్సి ఎంతో పోరాటం చేశారని ఆమె గుర్తు చేశారు. సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా కమీషనరేట్ కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. మన మందరం దేశ శ్రేయస్సుకోసం కల్సి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. టెక్నికల్ పుష్పా,అడ్మిన్ డి.సి.పి. సురేందర్‌రెడ్డి,ఐ.టి. డి.సి.పి. టి. రాధేష్ మురళి, డి.డి. డి.సి.పి. శ్వేతా,సి.ఏ.డి.ఓ. ఎన్. సుధారాణి, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, ఏ.ఓ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజియాగూడ ఇమాంపురాలోని కమ్యూనిటీహాల్‌వద్ద నవ భారత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు విన్ య్ ుక్ ుప్ ార్ ,జ ుస్వంత్ క్ ుప్ ార్ , మహేష్‌బాబు,సంతోష్‌కుమార్,పాటిల్,బాలకిషన్,యాదయ్య,సురేందర్,మహేందర్,దర్శన్,గౌతమ్ పాల్గొన్నారు.




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో జాతీయ పతాకాన్ని ఏగురవేశారు. అనంతరం అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రంలో కార్పొరేటర్లు ఎం. స్వామి యాదవ్,నసీరుద్దీన్‌తోపాటు పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో అధ్యక్షులు ప్రకాష్చారి, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కాచారి, కోశాధికారి బోనాల శ్రీనివాస్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఉస్థలా బస్తీ లాలా టెంపుల్ రాణిగంజ్లో ఫ్లాగ్ హోస్టింగ్. త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు గణేష్ దేవాలయం సికింద్రాబాద్ రాంగోపాల్ పేట డివిజన్ సనత్ నగర్ నియోజకవర్గం. సభ్యులు : శ్రీను , బెల్లం రాజు , కర్పూరం రాజు , బాబు గౌడ్ , చందు , సంజయ్ , వినోద్